సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 170 | శనివారం, 15 నవంబర్ 2025



## మల్లన్న ఆలయంలో దీపోత్సవం

కొమురవెల్లి, మన చౌరాస్తా : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పవమాన సూక్త, దుర్గాసూక్త పారాయణం, శ్రీలలితా సహస్ర నామ పారాయణం చేశారు. కార్యక్రమములో ఆలయ కార్య నిర్వహణ అధికారి టి.వెంకటేష్, ఏఈ భాస్కరరావు పాల్గొన్నారు.



# మంజూరై ప్రతీ ఇల్లు నిర్మాణం కావాలి

- స్పెషల్ డ్రైవ్ తో పూర్తి చేయండి
- అధికారులు క్షేత్ర స్థాయిలో దృష్టి పెట్టాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లాలో వంద శాతం త్వరగా పూర్తి కావాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద.. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవోలు, హౌసింగ్ పీడీ, ఎంపీడీఓల, ఇంజినీరింగ్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా శుక్రవారం కలెక్టర్ రివ్యూ చేశారు. ముందుగా అన్ని మండలల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చేపట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు. ఎస్‌హెచ్‌జీ గ్రూప్ ల ద్వారా లబ్ధిదారులకు రుణాలని ఇప్పించి నిర్మాణలు ప్రారంభించే విధంగా పేద లబ్ధిదారులకు సహకరించాలన్నారు. సూర్యాపేట నుంచి వస్తున్న ఇసుకను త్వరగా సరఫరా చేసి లబ్ధిదారులకు అందించే విధంగా మైన్స్ ఏడీని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు కనీసం 50 ట్రిప్ ల ఇసుక రవాణా అయ్యేలా చూడాలన్నారు. ప్రధాన మంత్రి ఆవజ్ యోజన పథకానికి సంబంధించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ రేపటి లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

wanted

విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way




# ఘనంగా వాస్విక్ ఫౌండేషన్ వార్షికోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** వాస్విక్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. డీసీపీ రాజ మహేంద్ర నాయక్, సీబీఐ మాజీ జెయింట్ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందిస్తూ జనగామ జిల్లానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవలు అందిస్తుందని, కరోనా సమయంలో అనేక సేవలందించారని గుర్తు చేశారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ రోడ్డు ప్రమాదాలు జరగకుండా గత ఐదు సంవత్సరాలుగా



నిరంతరం బేరికేడ్లు అందిస్తున్నారని తెలిపారు. ఫౌండేషన్ చైర్మెన్ మాట్లాడుతూ.. 2019 నవంబర్ 14న స్థాపించి నిరంతరాయంగా సేవలను అందించడంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## ప్రతిభ చాటిన ఓబుల్ కేశ్వపూర్ విద్యార్థులు

**జనగామ, మన చౌరాస్తా :** వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జెడ్ పి హెచ్ఎస్ ఓబుల్ కేశ్వపూర్ పాఠశాల విద్యార్థులు చిన్నారులు జె. కావ్య, డి. హారిక, బి ఉమామహేశ్వరి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. వీరికి జనగామ లో ఒక వేడుకల మందిరంలో జరిగిన వాస్విక్ ఫౌండేషన్ వారి 6 వ వార్షికోత్సవం లో మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బహుమతి అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నిమ్మ వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# నారాయణ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా, హై స్కూల్ కార్డినేటర్ సాయి కృష్ణ, ఉపాధ్యాయులు చాచా నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హానా మాట్లాడుతూ నవంబర్ 14 బాలల దినోత్సవం.. మన మొదటి దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు అని, ఆయనకు చిన్న పిల్లలు అంటే చాలా ఇష్టమని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవం తో మెలగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వారి డాన్స్‌లతో అలరించారు. కార్యక్రమంలో హైస్కూల్




డీన్ విక్రమ్, స్కూల్ ఏవో ఎండీ అన్వర్, వీపీలు రేణుక, శ్రీలేక, రజని, బాను సంతోష్, మహేష్ అశోక్, అఖిల్, అనిత, లిఖిత , శేఖర్ పాల్గొన్నారు.

# కుక్కలు, కోతులను నివారించాలి

- సీపీఎం పట్టణ కార్యదర్శి ప్రకాష్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో అంబేద్కర్ నగర్ ఆర్డీవో ఆఫీస్ వెనక లో సిఫర్ కాలనీ మైనార్టీ కాలనీలో సీపీఎం శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పొన్నాల ఉమ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ హాజరై మాట్లాడారు. జనగామ పట్టణంలో కోతులు కుక్కలు చాలా విపరీతంగా ఉన్నాయని, కోతులు ఇంట్లోకి వచ్చి ఇంట్లో ఉన్న వస్తువులను ఎత్తుకపోతూ మహిళలు, వృద్ధులు, పిల్లలపై దాడు చేస్తున్నాయన్నారు. మున్సిపల్ స్పెషలాఫీసర్, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ప్రత్యేక శద్ధ వహించి కుక్కలు, కోతులను నివారించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కల్యాణం లింగం, శాఖ కార్యదర్శులు



దూసరి నాగమణి, కూడా బాలస్వామి, యాదగిరి రేణుక, శ్రీలత, అమ్ములు, మున్నీరు, లక్ష్మి, గణేష్, శోభ తదితరులు పాల్గొన్నారు.




# బాల్యం ప్రతి ఒక్కరికి వరం

**నర్మెట, మన చౌరాస్తా :** నర్మెట మండలంలోని ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ బాల్యం ప్రతి ఒక్కరికి వరమని, పిల్లల మనసులు విరిసీ విరియని పువ్వులంతా స్వచ్ఛంగా ఉంటాయన్నారు. మాజీ ప్రధాని జవహరల్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు నవంబర్ 14న దేశమంతా బాల దినోత్సవం జరుపుకుంటారని ఆయనకు పిల్లలతో అనుబంధం ఎక్కువ అని, ఈ సందర్భంగా పాఠశాలకు గ్రామ మాజీ సర్పంచ్ పగడాల విజయ నర్సయ్య విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులు, బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులకు చికెన్ బగారా రైస్, స్వీట్స్ తో అతిథి భోజనం పెట్టారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు జే.ఉపేందర్ ఉపాధ్యాయులు పి.విద్యావతి, తుమ్మ ఆరోగ్యమ్మ అంగన్వాడి టీచర్లు సంధ్య, మమత ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవం

**జనగామ, మన చౌరాస్తా :** స్థానిక ఏకశిలా పబ్లిక్ స్కూల్లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. పాఠశాలలో చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, పాటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిరా, అకాడమిక్ ఇంచార్జ్ సలీం, మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ‘మత్తు’కు దూరంగా ఉండాలి

## ▪ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం జనగామ మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పరస్పర గౌరవం, క్రమశిక్షణ పాటించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై చెన్నకేశవులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహానికి విరాళం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలోని చిన్నరంచర్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటుకు కాంగ్రెస్ మండల యువజన నాయకుడు కళ్లెం రమేష్ రూ.5016 విరాళం అందజేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు కెమిడి రాజు, పెన్నింటి బాపురెడ్డి, కరుణాకర్ రెడ్డి, గ్రామ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# చాచా నెహ్రూకు ఘన నివాళి

**కొమురవెల్లి, మన చౌరస్తా :** నవ భారత నిర్మాత, తొలి ప్రధాని, భారతరత్న, జవహర్ లాల్ నెహ్రూ జయంతిని మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కాయితా శ్రీనాథ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల సెక్రటరీలు సార్ల లింగం, జంగని రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల యూత్ సెక్రటరీ లు ఉప్పల వంశీకృష్ణ, యేనిశెట్టి కిరణ్, టౌన్ అధ్యక్షుడు గుండా మహేష్, సోషల్ మీడియా యూత్ కొఆర్డినేటర్ కొయ్యడ ప్రశాంత్, దండు రమేష్, సిపిఐ నాయకులు బాల్ మెహన్, సుధాకర్, తుపాకులు కిషన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మకూరు పాఠశాలలో బాలల దినోత్సవం

**నర్మెట, మన చౌరాస్తా :** మండలం బొమ్మకూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు సభాధ్యక్షులుగా వ్యవహరించగా ముఖ్య అతిథులుగా ఎంఈవో ఎం.ఐలయ్య, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ వేముల నాగరాజు, డిజిటల్ లిటరసీ కోఆర్డినేటర్ కావ్య, గ్రామ కార్యదర్శి సుజాత పాల్గొని మాట్లాడారు. ‘బాలల దినోత్సవం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, ప్రతి పిల్లవాడి హక్కులు, అభివృద్ధి, భవిష్యత్తు పట్ల మన బాధ్యతను గుర్తు చేసే రోజు. బొమ్మకూరు పాఠశాలలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం. తల్లిదండ్రులు పాఠశాలతో చేయి కలిపితే విద్యార్థుల భవిష్యత్ మరింత



వెలుగులు నిండుతుంది..’ అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజా కిరణ్, కృష్ణవేణి, అంగన్వాడి టీచర్ నాగమణి, గ్రామ పెద్దలు శంకర్ నాయక్ , మల్లేశం, తిరుపతయ్య రాజు, సుధాకర్ కరుణాకర్, కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ వాస్తవ్యులు అరుణ్ కుమార్ విద్యార్థులకు టైలు, బెల్టులు, బ్యాడ్జీలు అందించారు.

### జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో

# అల్పాహారం పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** నిర్మల కిరణం షాప్ ఓనర్ బిర్రు నరసింహులు మానవత దృక్పథంతో జనగామ జిల్లా ఆస్పత్రి పరిసర ప్రాంతంలో వైద్యం కోసం వచ్చిన రోగులకు రోగుల బంధువులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీంరాజు మాట్లాడుతూ అల్పాహార కార్యక్రమం నిర్వహించిన బిర్రు నరసింహులుకు ధన్యవాదాలు తెలిపారు. నిత్య అన్నదానం కోసం దాతలు ప్రజలు ముందుకు వచ్చి బియ్యం, కూరగాయలు అందించి ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చాలని, సందర్భం ఏదైనా కానీ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములు కావాలని, భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా యువత, ప్రజలు, దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి, ఎండి అఫ్రోజ్, పండుగ నరేష్, తుంగ సతీష్, ఉల్లెంగుల మణి, బింగి నరసింహులు, కొయ్యడ విశ్వ పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవం

**బచ్చనపేట, మన చౌరస్తా :** జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బిషప్ తుమ్మ బాల పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు క్విజ్ వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫాదర్ అగస్టీన్ హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు అలాగే విద్యార్థులతో రేపటి భవిష్యత్తు గురించి మాట్లాడారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై బాల రెడ్డి నెహ్రూ గొప్పతనాన్ని విద్యార్థులకు చెప్పాడు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్ భాస్కరాచారి శాంత ఫర్జానా అనిఫా శ్వేత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# గంజాయి పట్టివేత..నలుగురి అరెస్టు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ శివారులో గురువారం ఎస్ఐ దివ్య నేతృత్వంలో పేట్రోలింగ్ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోతుండగా వారిని వెంబడించి అదుపులోకి తీసుకుని తనిఖీ చేయడంతో 750 గ్రాముల




ఎండు గంజాయి దొరికింది. సిఐ పులి రమేష్ ఆదేశానుసారం పూర్తి స్థాయిగా విచారించగా భద్రాచలంలో గుర్తు తెలియని వ్యక్తులు నుండి తాము కొనుగోలు చేసి వినియోగం కోసం తెచ్చుకున్నట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఇల్లందుల నిఖిల్, కలిపాక శ్రీనివాస్, పచ్చిమాట్ల సాయినాథ్, బండ అంజయ్యగా గుర్తించారు.

# జనగామలో కాంగ్రెస్ విజయోత్సవం



**జనగామ, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో జనగామలో విజయోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి 'జూబ్లీహిల్స్ విజయం ప్రజల తీర్పు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న విశ్వాసానికి ఇది ప్రతీక. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ తీసుకుంటున్న నిబద్ధతను ప్రజలు మరల ధృవీకరించారు. తెలంగాణ అంతటా కాంగ్రెస్ విజయ పథం కొనసాగుతుంది..' అన్నారు. విజయోత్సవాల్లో పటాకుల కాల్చి, మిఠాయిల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, జనగామ, తరిగొప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వగాలబోయిన యాదగిరి, ఏఎంసీ డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్, బొట్ల నర్సింగరావు, నామాల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, జమల్ షరీఫ్, వంగల మల్లారెడ్డి, గాదెపక రామచంద్రం, బొట్ల శ్రీనివాస్, తుపాకుల రాములు, జంపన్న, జగదీశ్, మహిళా కాంగ్రెస్ నేతలు కళ్యాణి, శ్రీలత, అండాలు, రేణుక, పద్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, రఘు, రాజు, అరవింద్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వ విజయం



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదేనని మరోసారి రుజువైందన్నారు. ఇది ప్రజా విజయమని.. ప్రజా ప్రభుత్వ విజయమని.. సీఎం రేవంత్ రెడ్డి విజయమని పేర్కొన్నారు. ఇకనైనా ప్రతిపక్ష పార్టీలు సోయి తెచ్చుకొని ప్రజల గురించి ఆలోచించాలని, లేదంటే ఇలాంటి భంగపాటు తప్పదని హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇది పునరావృతం అవుతుందన్నారు.

# కాంగ్రెస్ గెలుపుతో నాయకుల సంబరాలు



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిగా నవీన్కుమార్ గెలుపుతో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు అంబేడ్కర్ చౌక్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఫేక్ సర్వేలు చేపట్టినప్పటికీ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ గెలుపు తొలి అడుగు అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, ఎలుకదుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు స్వరూప,ఆదరి రవీందర్, బొజ్జపురి అశోక్ ముఖర్జీ పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం







భీమదేవరపల్లి, మన చౌరాస్తా : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో శుక్రవారం విశేషమైన వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతలు, ప్రజాస్వామ్య మూల్యాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాయి. ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులే పాఠశాల పర్యవేక్షణ, తరగతి నిర్వహణ, శుభ్రత వంటి బాధ్యతలను స్వీకరించి 'స్వీయపాలన' ఆచరణలో చూపించారు. మండలంలోని ములుకనూర్ అంగన్‌వాడీ రెండో కేంద్రంలో నిర్వహించిన వేషధారణ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్, ఝాన్సీరాణి, సైనికులు, డాక్టర్లు, టీచర్లు వంటి వేషాలలో పాల్గొని సందడి చేశారు. చిన్నారుల అమాయకభావాలు, జాతీయ నాయకుల పాత్రల్లో చేసిన హావభావాలు తల్లిదండ్రులను, గ్రామస్థులను అలరించాయి. అలాగే కేంద్రంలో పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ అంగన్‌వాడీ టీచర్లు చిన్న అవగాహన సమావేశం కూడా నిర్వహించారు. వేడుకల్లో అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలన భావన పిల్లల్లో స్వీయనియంత్రణ, నిర్ణయాత్మకత, బాధ్యతాత్మకతలకు పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. పాఠశాలలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. మండలవ్యాప్తంగా తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

# అభివృద్ధి, సంక్షేమాలకు ఆశీర్వచనం



**కొమురవెల్లి మన చౌరాస్తా :** జూబ్లీ హిల్స్ ఉపఎన్నికకు సంబంధించిన ఫలితాలలో భాగంగా కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ మాట్లాడారు. జూబ్లీహిల్స్ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. నోరు పారేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపునకు మళ్ళి శుభపరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడాలని చివరికి అభివృద్ధి, సంక్షేమమే గెలిచిందని, రేవంత్ రెడ్డి వ్యూహం, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషి ఫలించిందన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌక్‌ను అభివృద్ధి చేయాలి



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** కొత్తకొండ వీరభద్రస్వామి జాతర ఏర్పాట్లపై హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితెల సతీష్‌బాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం ములుకనూర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా పర్యవేక్షిస్తున్న సమయంలో అదనంగా కమిటీల ఏర్పాటు అవసరమేమిటని ప్రశ్నించారు. గత జాతరలో ఎదురైన ఇబ్బందులు తిరగకూడదనే ఉద్దేశంతో నాయకులందరినీ వారి బాధ్యతలకు అనుగుణంగా గౌరవించాలని సూచించారు. "నేనే టికెట్ కొంటున్నా" అని చెప్పడం కంటే ప్రతి ఒక్కరి పని, స్థానాన్ని గౌరవించే విధానం ఉండాలని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా పాస్‌ల కేటాయింపు పారదర్శకంగా జరగాలని అన్నారు. ములుకనూర్ అంబేద్కర్ చౌక్ అభివృద్ధి అత్యవసరమైందని, అవసరమైతే ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచాలని కోరారు. ఆర్టీసీ శాఖ మంత్రి అయిన నేపథ్యంలో హనుమకొండ-సిద్దిపేట మధ్య షట్లింగ్ సర్వీస్ నడపడం, రాత్రి 10 గంటలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం అవసరమన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలులో మంత్రి బాధ్యత మరింత ఉందని గుర్తుచేసిన ఆయన, మొంథా తుఫాన్ బాధితులకు ఇచ్చిన పది వేల రూపాయల సాయం తగదని, ఎకరాకు 25 వేల రూపాయలు, మరణించిన వారికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు మండల సురేందర్, మాజీ ఎంపిపి సంగ సంపత్, నాయకులు మహేందర్‌రెడ్డి, బిక్షపతి, నవాబ్ పాషా, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతుల పట్ల తీసుకుంటున్న నిర్ణయాలు తెలంగాణ పత్తి రైతులకు శాపంగా మారిందని పత్తి రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని వెంటనే సిసిఐ నిబంధనలు మార్చి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషాను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి అప్పుల తెచ్చి పత్తి పంట వేశారన్నారు. పకృతి వైపరీత్యాలతో జిల్లాలో పత్తి దిగుబడి తగ్గిందన్నారు. చేతికొచ్చిన కొద్దిపాటి పత్తి మిల్లులలో నిర్వహిస్తున్న సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే అధికారులు నిబంధన ప్రకారం పత్తిలేదని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, నాయకులు మంగ బీరయ్య, కొడిమల ప్రభాకర్, కర్రె సత్తయ్య, కొడిమల సిద్ధులు, రాజు తదితరులు పాల్గొన్నారు.